# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ ఆదివారం, 27 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 268 పేజీలు 08 వెల : 6/-



## బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ అనంతరం

# గులాబీ దళం వికసించేనా??

- టిఆర్ఎస్ అనంతరం బిఆర్ఎస్ 25 సంవత్సరాల ప్రస్థానం,
- 10 సంవత్సరాల అధికారం 2023లో ఎదురైన ఓటమి అనంతరం జరిగే వరంగల్ బహిరంగ సభలో గులాబీ దళం గుబాలించేనా!
- బహిరంగసభ స్థల రహదారులని గులాబీమయం..
- అడుగడుగుననాయకుల పేర్లతో హరి బోర్డింగులు.
- ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ ద్వారా మౌనం వీడనున్నారా!
- కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల అమలవుతున్న తీరుపై సింహం గర్జించేనా!
- కాంగ్రెస్‌లో కలవరం.. కమలం కకావికలం అయ్యేనా?
- గులాబి దళ నాయకుడి ఉపన్యాసంపై రాజకీయ విశ్లేషకుల్లో సర్వత్ర ఉత్కంఠ?

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి భువనగిరి ఖాజా భాయ్

1052లో నాన్ ముల్కీ గో బ్యాక్ ఉద్యమం, 1956లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, అనంతరం అంతరించిపోయిన తెలంగాణ ఉద్యమాన్ని భువనగిరి పోరుగడ్డ 1997-98లో పునర్జీవం పోసింది. తదనంతరం తెలంగాణ ఉద్యమకారులు, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సాంస్కృతిక పాటలు తెలంగాణ ప్రజలను ఆంధ్ర పాలకుల హయాంలో తెలంగాణ ఉద్యమాలను అణిచివేతలపై ఆలోచింపజేశాయి. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి అవతరించిన అనంతరం పట్టిన పోరుబాట ఫలితంగా 25 సంవత్సరాల ప్రస్థానం తెలంగాణ ప్రజల త్యాగాల ఫలితంగా తల్లి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించింది. అనంతరం బిఆర్ఎస్‌ని కెసిఆర్ ఏర్పాటు చేసిన అనంతరం జరిగిన ఎన్నికల్లో కెసిఆర్ గులాబీ దళం మరోమారు విజయం సాధించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాన్ని సాధించాలనుకున్న కేసీఆర్ అన్యోన్యంగా ఓటమిపాలైంది. తదనంతరం 15 నెలల అనంతరం భారతీయ రాష్ట్రీయ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో 25 సంవత్సరాల రజతోత్సవ భారీ బహిరంగ సభ ద్వారా గులాబీ దళం మళ్లీ రాష్ట్ర ప్రజలు తన అస్తిత్వాన్ని గుభాళింపజేసేందుకు చేస్తున్న ప్రయత్నాలపై రాజకీయ విశ్లేషకులు గమనిస్తున్నారు. ఎన్నికల్లో కేసీఆర్ విజయం సాధించిన అనంతరం అసెంబ్లీకి రాకపోవడం ప్రమాణ స్వీకారం చేయడంలో అలసత్వంగా వ్యవహరించడంతో కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల నాయకులు బిఆర్ఎస్ ఇక టిఆర్ ఎస్ పార్టీ అంటూ, ఆ పార్టీ పని అయిపోయి ఓదని విస్తృతంగా ప్రచారం చేసిన సందర్భాలలో కూడా కెసిఆర్ మౌనం పాటించారు. ఎట్టకేలకు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతున్న సందర్భంగా కెసిఆర్ అసెంబ్లీలో ప్రత్యక్షమై అధికార పార్టీ నాయకులకు ఆశ్చర్య చికితులు చేశారు. 10 సంవత్సరాల పాటు బిఆర్ఎస్‌తో అంట కాగిన ఎంఐఎం కాంగ్రెస్ పార్టీతో లోపాయి కారిగా దగ్గరైనప్పటికీ కెసిఆర్ లో ఎటువంటి మార్పు కనిపించకపోవడంతో రాజకీయ విశ్లేషకులు ఆశ్చర్య చకితులయ్యారు. అంతేగాక అన్నదాతల పంటలు ఎండిపోతున్న దశలో సాగునీటి కోసం కెసిఆర్ పోరు పాట పట్టడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకత్వాలను ఆలోచింపజేసింది. ఈ దశలో భారతీయ రాష్ట్రీయ పార్టీ (బిఆర్ఎస్) అధినేత మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సొంతహగ రాజనీతిజ్ఞ శాస్త్రవేత్త, బహుముఖ ప్రఖ్యాశాలి, కెసిఆర్ మౌనం వెనుక ఒక ఉద్దేశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు ఎన్నో మార్లు విశ్లేషించారు. ఈ నేపథ్యంలో గత 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిస్థితులను విశ్లేషించుకుంటూ, బిజెపి అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలను గమ నిస్తూ ఉండిపోయిన ఆయన ఎట్టకేలకు వరంగల్లో నిర్వహించు భారీ బహిరంగ సభ ద్వారా తన ఉద్యమస్ఫూర్తిని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మరోమారు గర్జించేందుకు సిద్ధమయ్యారు. ధర్మపురి మండల కేంద్రంలో సుమారు ఒకవి 2005 ఎకరాల రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల ప్రజలతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు సన్నదమయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలివస్తున్న ప్రజల రహదారులని కులాభిమయం చేశారు. నాయకులతో కూడుకున్న భారీ హరి బోర్డింగులు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా హనుమకొండ, వరంగల్ జిల్లాలలో టిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవాన్ని సంతరింప చేసేందుకు ఈ సభ దోహదపడనున్నదని ప్రజలు భావిస్తున్నారు. అంతేగాక సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కేసీఆర్ సభ ద్వారా ఇచ్చే ప్రసంగం రాజకీయ విశ్లేషకులలో ఉత్కంఠ రేపుతుంది. బిఆర్ఎస్ నిర్వహించే రజితోత్సవ వేడుకలు పార్టీకే పరిమితం కాదని యావత్ తెలంగాణ సమాజానికి భాగస్వామ్యం చేసేందుకేనని ఆ పార్టీ నాయకులు విన్నవి స్తున్నారు. అంతేగాక తెలంగాణ ప్రజల త్యాగాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ తన అస్తిత్వాన్ని గెలుపుకు నేందుకు నాంది పలుకుతుందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఏది ఏమైనా బిఆర్ ఎస్ నిర్వహించు భారీ బహిరంగ సభ కాంగ్రెస్ పార్టీలో కలిసిన







ఎమ్మెల్యేలకు ఆలోచింప చేస్తుందని రాజకీయ విశ్లేషకు లు భావిస్తున్నారు. ఇది ఏమైనా వరంగల్ భారీ బహిరంగ సభతో గులాబీ దళం మరో మారు తెలంగాణ రాష్ట్రంలో రెక్కలు విచ్చుకొని గుభాలించనున్నాదా? కాంగ్రెస్, బిజెపికి సవాలు విసరనున్నదా వేచి చూడాల్సిందే.

# పాత తరం నేతలకు కాలం చెల్లింది..




- కొత్త తరం నేతలు రాజకీయాల్లోకి రావాలి
- ప్రేమతోనే ప్రజల మనసు గెలుచుకుంటాం..
- బీజేపీవీ ద్వేషపూరిత రాజకీయాలు
- 'భారత్ సమ్మిట్'లో రాహుల్ గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పాతతరం రాజకీయ నేతలకు కాలం చెల్లిందని.. కొత్త తరం రాజకీయాల్లో రావాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో శనివారం నిర్వహించిన 'భారత్ సమ్మిట్'లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విధానాలను తాము వ్యతిరేకిస్తామని.. ఆ విషయంలో ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుందని అన్నారు. బీజేపీ ద్వేషం, కోపం, భయాలతో ముందుకు సాగితే.. తాము మాత్రం ప్రేమ, అనురాగం, ప్రజల సమస్యలను వినడంపైనే దృష్టి సారించామని తెలిపారు. గత పదేండ్లలో ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు మారిపోయాయని.. మోడ్రన్ సోషల్ మీడియా జనరేషన్ వచ్చాక రాజకీయాల్లో పాతతరం రాజకీయ నేతలకు కాలం చెల్లిందని అన్నారు. కొత్త తరం పాలిటిక్స్‌లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్య, ఆరోగ్యం, ప్రజాస్వామ్య విలువల పునరుద్ధరణపై యువతలో భిన్నమైన అభిప్రాయాలు ఉంటాయని.. అవి దేశానికి దిశానిర్దేశం చేసేవిలా ఉండాలని ఆకాంక్షించారు.

### మూసీతో భవిష్యత్తులో ఉపాధి: సీఎం రేవంత్‌రెడ్డి

భవిష్యత్తులో మూసీ నదిని నగరానికి అతిపెద్ద ఆకర్షణగా మార్చి వేల మందికి ఉపాధిని కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. న్యూయార్క్‌లోని హడ్సన్, లండన్‌లోని థేమ్స్, టోక్యోలోని సుమిదాతో సహా అనేక నగరాల్లో నదులను, నది తీర అభివృద్ధిని అధ్యయనం చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి.. పేదలకు పంచడమే తమ ధ్యేయమని చెప్పారు. తాము ఇప్పుడే పనులు మొదలు పెట్టామని.. భవిష్యత్తులో ఇంకా చేయాల్సింది చాలా ఉందని స్పష్టం చేశారు. త్వరలో గిగ్, యాప్ వర్కర్స్ వెల్ఫేర్ పాలసీని రూపొందించబోతున్నట్టు ప్రకటించారు.

# యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి ప్రభుత్వ కృషి



- యువజనులకు కని విని ఎరగని అవకాశాలకు ఇదే తరుణం
- 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ
- రిక్రూట్లకు 51 వేల పైచిలుకు నియామక పత్రాలు పంపిణీ

**న్యూఢిల్లీ :** ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల వృద్ధి కొనసాగేలా తన ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నదని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో రిక్రూట్లకు 51 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేసిన అనంతరం 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, యువజనులకు కనివిని ఎరగని అవకాశాల కల్పనకుఇదే తరుణమని అన్నారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) చెప్పిందని, ప్రతి రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని మోడీ తెలియజేశారు. ఆటోమొబైట్, పాదరక్షల పరిశ్రమల్లో ఉత్పత్తి, ఎగుమతి కొత్త రికార్డులు సృష్టించాయని, భారీ సంఖ్యలో ఉపాధి కల్పించాయని మోడీ వెల్లడించారు. తన ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ,

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
27-04-2025
2

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

- ప్రమాద స్థలాలను పరిశీలించిన రిసొల్యూషన్ టీం, ఎస్సై ఆంజనేయులు
- స్పీడ్ బ్రేకర్ ల కోసం స్థలం గుర్తింపు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో శనివారం రోడ్డు ప్రమాదాల నివారణకు యాక్సిడెంట్ రిజోల్యూషన్ టీం ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టడం జరిగిందని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి ఏదైనా రోడ్డు భద్రత సంబంధించిన చర్యలు, జాగ్రత్తల గురించి ఏ ఆర్ టి యాక్సిడెంట్ రిసొల్యూషన్ టీం ఆధ్వర్యంలో తనిఖీ చేసి కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం అయిందని తెలిపారు. ముఖ్యంగా గాంధారి పట్టణంలో ఖచ్చితంగా స్పీడ్ బ్రేకర్లు, రాంబల్ స్ట్రిప్ట్స్ వేయాలని టీం సూచనలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, ఆర్ అండ్ బి ఏ ఈ రవితేజ మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ టాలెంట్ కో ఆర్డినేటర్‌గా గోపాలకృష్ణ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రభుత్వ గుర్తింపు పొంది తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభావంతులైన వారి ప్రతిభను గుర్తించి వెలుగు లోకి తెస్తున్న సంస్థ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ టాలెంట్ సెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ చింతపట్ల వెంకటాచారి నిజామాబాద్ జిల్లా కో ఆర్డినేటర్‌గా రాఘవాపురం గోపాలకృష్ణ ను నియమించారు. గోపాలకృష్ణ కంజర ప్రభుత్వ ఉన్నత పాంశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, దేశంలో ఇస్తున్న లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ తో సమానమని తెలిపారు. జిల్లాలో కూడా ఈ అవార్డు కు అర్హత గల వారిని గుర్తించి ఐకాన్ అవార్డు అందజేస్తారని తెలియజేశారు.

## గిరిరాజ ప్రభుత్వ కళాశాలకు మరో ప్రతిష్టాత్మక పురస్కారం

**ఢిల్లీలో అవార్డు అందుకున్న ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఎడ్యుకేషన్ వరల్డ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా హైయర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ 2025 -26 విద్యా సంవత్సరానికి గాను స్వయం ప్రతిపత్తి హెూదా గల గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఉత్తమ ప్రమాణాలతో తెలంగాణ రాష్ట్రంలో 5వ స్థానంలో నిలవడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో ఈ అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత కలిగిన ఈ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఉత్తమ ప్రమాణాలతో 5వ స్థానంలో నిలిచి ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్, అకడమిక్ కో-ఆర్డినేటర్ ఐ. గంగాధర్, పి.ఆర్.ఓ. డాక్టర్ దండు స్వామి, ఎన్.సి.సి. అధికారి లెఫ్టినెంట్ డా. రామస్వామి, వివిధ విభాగాల అధిపతులు వినయ్ కుమార్, డాక్టర్ రంజిత, డాక్టర్ ఉమా కిరణ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రమేష్ గౌడ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, పూర్ణ చందర్ రావు, అధ్యాపకులు, ఏ.ఓ. జగన్, సూపరింటెండెంట్ ఉదయభాస్కర్, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, నిజామాబాద్ పట్టణ ప్రముఖులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## రజతోత్సవ వేడుకల ముందు బీఆర్ఎస్‌కి షాక్..

**బిఆర్ఎస్ నాయకుడు ఆసిఫ్ ఖాన్ కాంగ్రెస్‌లో చేరారు.**

**కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవం వేడుకల ముందు ఆ పార్టీ నాయకుడు ఆసిఫ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆసిఫ్ ఖాన్ శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆసిఫ్ ఖాన్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ త్వరలో కూకట్ పల్లి నుంచి తన ఆధ్వర్యంలో చాలా మంది కాంగ్రెస్ పార్టీ లో చేరుతారని అన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమంలో పాలు పంచుకోవాలని, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మూసా పేట మాజీ అధ్యక్షుడు చున్ను పాషా, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు

- ఏటా భూ రికార్డుల ఆధునీకరణ
- రైతులకు ఉచిత న్యాయ సేవలు
- భూభారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి (ఆర్.ఓ.ఆర్ - 2025) నూతన చట్టం ద్వారా భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఆధార్ తరహాలోనే భూకమతాలకు భూదార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. నిర్దిష్ట గడువులోపు భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్, నందిపేట, ఆర్మూర్ మండల కేంద్రాలలో శనివారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. ఇదివరకు అమలులో ఉన్న ధరణితో పోలిస్తే, రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని అన్నారు. భూధార్ నెంబర్ కేటాయిపు వల్ల భూ ఆక్రమణలకు, అనవసర వివాదాలకు అవకాశం ఉండదని, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు, భరోసా లభిస్తుందని అన్నారు. భూముల రికార్డులలోని పొరపాట్లను పరిష్కరించేందుకు ధరణిలో అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా అలాంటి సమస్యలు పరిష్కరించుకునే వెసులుబాటు కల్పిస్తూ నూతన చట్టంలో అవకాశం కల్పించారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని, కొత్త ఆర్ఓఆర్ చట్టంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్ర విచారణ జరిపిన తరువాత తనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తారని వివరించారు. ఈ చట్టంలో నివాస స్థలాలు, గ్రామకంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. సుదీర్ఘ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న సుమారు 9 లక్షల సాదాబైనామా దరఖాస్తులకు భూభారతి చట్టం ద్వారా క్రమబద్ధీకరించుకునే అవకాశం ఏర్పడిందని, హై కోర్టు విధించిన స్టే ఉత్తర్వులు తొలగిన మీదట వీటిని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల ఆధునీకరణ చేస్తారని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ నూతన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.

**సమస్యల పరిష్కారానికి ఉపయుక్తంగా ఉండేలా భూ భారతి నూతన చట్టం.. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**

అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. 17 రాష్ట్రాలలో నిపుణులు సమగ్ర అధ్యయనం చేసి, అన్ని రకాల భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఉపయుక్తంగా ఉండేలా ప్రభుత్వం భుభారతి నూతన చట్టం రూపొందించిందని తెలిపారు. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు ఉండేదని, నూతన చట్టంతో అధికార వికేంద్రీకరణ జరిగి కింది స్థాయి అధికారులకు కూడా అధికారాలు కల్పించారని తెలిపారు.ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. నిర్ణీత గడువు లోపు దరఖాస్తులను పరిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సదస్సులలో నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, మార్కెట్ కమిటీలు, పీఏసీఎస్ చైర్మన్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## కనీవిని ఎరుగని రీతిలో రజతోత్సవ సభ

- ప్రజల కోసం పనిచేసిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ
- నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




మునుపెన్నాడు కనీ విని ఎరుగని రీతిలో రజతోత్సవ సభను నిర్వహించనున్నట్లు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రజతోత్సవ వేడుకల సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల రజతోత్సవ సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న రజతోత్సవ సభ కుంభమేళను తలపించేలా ఉందని అన్నారు. దేశం మొత్తం తెలంగాణలో నిర్వహించే రజతోత్సవ వేడుకను చూసేందుకు తహతహలాడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణలోని రాష్ట్ర ప్రజలు రజతోత్సవ వేడుకకు స్వచ్ఛందంగా వచ్చేందుకు తండోపతండాలుగా తరలివస్తున్నారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తన ప్రాణాలను లెక్కచేయకుండా తెలంగాణను తెచ్చారన్నారు. ఉద్యమం నుంచి వెనక్కి వస్తే రాళ్లతో కొట్టి చంపండి అని చెప్పిన మాట గుర్తు చేశారు. దేశంలో తెలంగాణను 29వ రాష్ట్రంగా తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని గుర్తు చేశారు. పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కోసం పనిచేసిన పార్టీగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ఇందులో భాగంగా కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు, 24 గంటల విద్యుత్ అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. కరోనా విపత్తు వల్ల సంక్షోభం ఏర్పడిన పెన్షన్లు ఆగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రజల్లో ఇంకా ముఖ్యమంత్రి కెసిఆర్ ఏ ఉన్నాడని అనుకుంటున్నారు. ఎక్కడ చూసినా రజతోత్సవ చర్చ జరుగుతుందన్నారు. ప్రతి డివిజన్ నుంచి ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ చేసుకొని బయలుదేరుతున్నట్లు చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధర్మారంలో కృష్ణ హెూటల్ ఆపోజిట్ రోడ్ లో వాటికి సంబంధించిన మంచినీరు, మజ్జిగ, ఆహారం టోకెన్లు అందజేస్తామన్నారు. అక్కడి నుంచి బయలుదేరిన తరువాత మార్గమధ్యంలో ఓ కళ్యాణ మండపంలో అర్బన్ నాయకులు వారిని రిసీవ్ చేసుకొని బోజనాలు అందజేసి అక్కడి నుంచి సభకు బయలుదేరుతాం అని వివరించారు. కని విని ఎరుగని రీతిలో వరంగల్లో జరిగే రజతోత్సవ వేడుక ఏర్పాట్లను ప్రజలు ఎప్పటికప్పుడు టీవీల్లో, పత్రికల్లో చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ దండు నీతూ కిరణ్, విఠల్ రావు, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, రవి చందర్, సత్య ప్రకాష్, దండు శేఖర్, ఏనుగందుల మురళి, దారం సాయిలు, నవీద్ ఇక్బాల్, ఇమ్రాన్, మతీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ ఆర్మూర్



తాళ్ల రాంపూర్ లో గీత కార్మికుల సాంఘిక పరిష్కరణ, గుడిలో నుంచి గౌడ మహిళలను గెంటి వేయడం, ఈత చెట్లు తగులబెట్టిన వారిపై చర్య గురించి కల్లుగీత కార్మిక సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్మూర్ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓకు వినతి పత్రం అందజేశారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ గీత కార్మికుల పక్షాన 4 డిమాండ్స్ వారికి తెలిపారు. అందులోని అంశాలలో గీత కార్మికులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలని, వీడీసీ లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, గౌడ మహిళలను గుడిలోకి గౌరవ ప్రదంగా ఆహ్వానించాలని, ఈత చెట్లను తగులబెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోని వారికి 2 కోట్లు నష్టపరిహారం ఇప్పించాలని, విడిసి కమిటీని నిషేధించాలని తెలుపగా వారు మాట్లాడుతూ మీరు చెప్పినవన్ని వాస్తవాలే అన్నారు. తప్పకుండా ఈ వారంలో పరిష్కరిస్తామన్నారని నాయకులు తెలిపారు. సాంఘిక బహిష్కరణ చట్ట ప్రకారం నేరమని అన్నారు. గీత కార్మికులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వి. వెంకట నరసయ్య, సిపిఎం నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, ఆర్మూరు మండల కార్యదర్శి వెంకటేష్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పెద్ది వెంకట్ రాములు, జిల్లా నాయకులు కోయేడి నర్సింహులు గౌడ్,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇ. సాయిలు. తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అంతా గులాబీ జాతర..

**బాలానగర్ లో కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ..**

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి



భారత రాష్ట్ర సమితి పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నేడు 27 తారీకు జరగనున్న వరంగల్ లో జరగనున్న భారీ బహిరంగ సభ కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అంతటా పార్టీ నాయకులతో కలిసి బైక్ ర్యాలీగా బయలుదేరి డివిజన్ అంతట గులాబీ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహా బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంగరంగవైభవంగా రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్‌ను చూడాలని, ఆయన ప్రసంగాన్ని వినాలన్న ఉద్దేశంతో ఈ నెల 27న గులాబీ పండుగ కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దితే కాం గ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దిగజార్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లిహౌనియోజకవర్గ నుంచి రజతోత్సవ సభకు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, పంజా రాంచందర్, శ్రీహరి, దేవులపల్లి కృష్ణామూర్తి, గంగొని చంద్రశేఖర్ సయ్యద్ ఖాజా (ఉమర్) డివిజన్ అధ్యక్షురాలు కె. కవిత, సీనీయర్ మహిళా నాయకురాలు గోళ్ళ సుజాత, కూకట్ పల్లి దళిత ఐక్య వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
27-04-2025
3

# సబ్బండ వర్గాల కష్టాలు తీరాలంటే కెసిఆర్ రావాలి

**ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



తెలంగాణలో సబ్బండ వర్గాలకు మేలు జరగాలంటే మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే రాజాల సురేందర్ అన్నారు. ఆయన శనివారం చలో వరంగల్ సభకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. గ్రామాల్లో అట్టడుగు వర్గాల ప్రజల ముఖాల్లో కేసీఆర్ పాలనలో సంతోషం ఏర్పడ్డాదన్నారు. 17 నెలల క్రితం మోసపూరి తా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో అటు రాష్ట్రాన్ని, ఇటు ప్రజలను వంచిం చారన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ,కుల వృత్తుల ప్రజలు సంతోషంగా బ్రతికారన్నారు. అలాంటి పరిస్థితులను చిత్రం చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు. వరంగల్ బహిరంగ సభకు తరలి రావడానికి ఏ గ్రామానికి పోయిన అపూర్వమైన స్పందన వస్తుందని, తామంటే తాము వస్తామని ప్రజలు ముందుకు వచ్చి తనపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. కానీ ప్రస్తుత ఎండల తీవ్రత పట్టి మన నియోజకవర్గం నుంచి అన్ని గ్రామాల నుంచి కొంతమందిని మాత్రమే తరలిస్తున్నామని, రానివారు టీవీల వద్ద కేసీఆర్ ప్రసంగాన్ని వినాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రానివారు ఇబ్బందులు పడవద్దని, ఎల్లవేళలా అందరికీ టిఆర్ఎస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. వరంగల్ కు వచ్చేకార్యకర్తలు ప్రయాణం జాగ్రత్త వెళ్లి రావాలన్నారు. కార్యకర్తలు అందరూ సమన్వయంతో సకాలంలో సభా స్థలానికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్ ,బద్దం శ్రీనివాస్ రెడ్డి, గైని రమేష్, దోకూరి రామ్ రెడ్డి, రామారెడ్డి మాజీ ఉపసర్పంచ్ నర్సారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, గండిపేట్ గ్రామ మాజీ సర్పంచ్ ఫారూఖ్ సీతయ్య ,పల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ కుంగుబాటు..
# 17మంది ఇంజినీర్లపై క్రిమినల్ కేసులు?



**హైదరాబాద్:** కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టుల లో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి ఘటనకు బాధ్యులైన నిర్మాణ సంస్థలు, ఇంజనీర్లపై చర్యలకు రంగం సిద్ధం అయ్యింది. మేడిగడ్డ కుంగిన సంఘటపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదికను అందజేసింది. ఈ నివేదికలో పలు సిఫార్సులు చేసింది. అందులో బాగంగా మేడిగడ్డ కుంగిన అంశంపై దాదాపు యాబై మంది ఇంజినీర్లపై చర్యలకు సిఫార్సు చేసినట్లు తెలిసింది. అదేవిధంగా ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డిఎస్ఏ) నివేదిక కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందింది. ఎన్డిఎస్ఏ నివేదికలో ని అంశాలు ఆందోళన కలిగించేరీతిలో ఉన్నాయి. ప్లానింగ్, డిజైనింగ్ లోపాలతో పాటు నిర్మాణ లోపాలు కూడా ఉన్నాయంటూ వాటి కొన్ని నిర్మాణాలను మొత్తం కూల్చివేయాలని ఎన్డిఎస్ఏ తన నివేదికలో పొందుపరచడం గమనార్హం. విశ్వసనీయ సమాచారం మేరకు దాదాపు 17 మంది ఇంజినీర్లపై క్రిమినల్ చర్యలు, మరో ముప్పై మంది ఇంజినీర్లపై శాఖపరమైన చర్యలకు సిఫార్సులు అంశాలున్నట్లు సమాచారం. మేడిగడ్డ బ్యారేజి కుంగిన సంఘటనలో కొంత మంది ఇంజినీర్లపై క్రిమినల్ చర్యలకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ సిఫార్సుచేసింది. మరో 30 మందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. నిర్మాణసంస్థ ఎల్ అండ్ టీపై కూడా చర్యలకు సిఫార్సు చేసినట్లు తెలిసింది.

# ఛలో వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలి రండి..

**కుకట్ పల్లి బి ఆర్ యస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీ ఆర్ ఎస్ జెండా(బీ ఆర్ ఎస్) రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రండి.. బిఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. తెలంగాణ జాతి పిత కేసి ఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షహభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాల తో డప్పు వాయిద్యాలతో తరలి రండి.. తెలంగాణ రాష్ట్ర ప్రజల వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ "రజతోత్సవ సభ " కు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు బస్తీల నుంచి బస్సులు కార్లలో వేలాదిగా తరలిరావాలని బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు రూ 37,70,935/- (ముప్పై ఏడు లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల ముప్పై అయిదు రూపాయలు ) డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు.తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని పెద్ద కొడపగల్ మండలంలోని బేగంపూర్ గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీహాస్పి టల్ బాన్సువాడ వారి తరుపున ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరగింది . ఉపాధి హామీ పథకం గురించి, ఎండాకాలం ఎండ తీవ్రత గురించి, ఆరోగ్య చూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న , సెవెన్ హిల్స్ హాస్పిటల్ బాన్సువాడ యాజమాన్యం బృందం ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# తాగునీటి కోసం తీవ్రవస్తులు పడుతున్న గ్రామస్తులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ మండలం ఆరేపల్లి గ్రామస్తులు తాగునీరు లేక అవస్థలు పడుతున్నారు. కొన్ని రోజుల క్రితం గ్రామ పంచాయతీ తాగునీటి బోరు పాడై పోయింది. దీంతో గ్రామస్తులు పొలాల వద్ద ఉన్న బోరు బావి నుంచి తాగునీటిని తీసుకో వాల్సిన పరిస్థితి నెలకొంది. మిషన్ భగీరథ నీళ్లు మురికిగా రావడంతో ఎవరు ఆ నీటిని తాగడం లేదు. వెంటనే అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య...

- **ఉగ్రమూకల దుశ్చర్యను తీవ్రంగా ఖండించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**
- **మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




జమ్మూకాశ్మీర్ పహల్గాం లో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హెూటల్ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని,ఉగ్రదాడి అమానుషం అని, జరిగిన సంఘటన చాలా బాధ కలిగించినది అని,ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదు అని, పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ,ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించారు, మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదు, ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.సామాన్యులను,మిలట్రీ అధికారులను, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని పి ఏ సి చైర్మన్ గాంధీతెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే గాంధీ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని పిఏసి చైర్మన్ గాంధీ కోరారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీళ్లు తాగడానికి వెళ్తూ కరెంట్ షాట్కు గురైన వ్యక్తి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి:




గాంధారి మండల కేంద్రంలో ఓ వ్యక్తి కరెంట్ షాక్కు గురయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి .శనివారం సాయిలు టీ పాయింట్ ప్రక్కన గల బోర్ మోటార్ వద్ద ఒక వ్యక్తి వాటర్ తాగడానికి వెళ్లగా, ప్రమాదవశత్తు కరెంట్ షాక్ తగిలి కిందపడిపోయాడు. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఎస్సై ఆంజనేయులు బ్లూ కోర్ట్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కిషన్ గౌడ్ మరియు సందీప్ ని ఘటన స్థలానికి పంపించారు. అక్కడికి చేరుకున్న సిబ్బంది వెంటనే కరెంట్ షాక్ తలిగిన వ్యక్తిని మలావత్ సక్రాం పరమల తండా, మత్ సంగెమ్ ఆటోలో గాంధారి గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. కరెంట్ షాక్ తగిలిన వ్యక్తి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. విషయంపై త్వరగా స్పందించిన కానిస్టేబుల్ కిషన్, సందీప్ ని సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ అభినందించారు.

# మదన్పల్లిలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో,పశువులకు పశువైద్యులు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిత్వహించి పశువులకు ఈ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధి డాక్టర్ లు కిరణ్ దేశపాండే మరియు ఉమామసహెర్ మాట్లాడుతూ, పశు వైద్య, పశువర్ధక శాఖ ఆధ్వర్యములో పశువుల ఈ టీకాలకార్యక్రమం నిర్వహిస్తుందని . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయముతో నిర్వహించే ఈ గాలికుంటు నివారణ టీకాలను, పశువులు కలిగిన ప్రతి పాడి రైతు వినియోగించుకోవాలని అన్నారు. పశువులు పునరోత్పత్తి సామర్థ్యం తగ్గకుండా చూడాలని, పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య డాక్టర్ లతో పాటు, టీ వినిత వి ఎల్ వో. ఆర్ కళ్యాణి జె వి ఓ, అహ్మద్ పాషా వి ఏ, గంగాధర్, శ్యామల, పుష్ప, గోపాల మిత్రులు,పశువులు కలిగిన రైతులు పాల్గొన్నారు.

# విత్తనశుద్ధితో మెరుగైన లాభాలు

- **మేలు రకం విత్తనం ఎంపిక కీలకం**
- **తక్కువ ఖర్చుతో మంచి దిగుబడి**

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



పంట సాగుకు ముందు రైతన్నలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడితో పాటు అధిక లాభం పొందవచ్చు. అందులో ప్రధానంగా మేలు రకం విత్తనాలను ఎంపిక, విత్తన శుద్ధి పాటిస్తే పంటను తెగుళ్లబారిన పడకుండా రక్షించుకోవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు తెలియజేశారు. సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు వివిధ పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు విత్తన శుద్ధి ప్రాముఖ్యతను తెలుసుకోవాలని కోరారు. రైతులకు విత్తనశుద్ధి ప్రాముఖ్యత వివరించి,రైతులకు స్వయంగా విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో నేర్పించారు. వానకాలంలో బోర్లు,బావుల కింద మెట్ట పొలాల్లో వేరుశనగ,కంది,పత్తి,వరి పంట సాగు చేసే రైతులు విత్తనశుద్ధి పాటిస్తే మంచి దిగుబడితోపాటు తక్కువ ఖర్చుతో అధిక లాభం పొందవచ్చని వివరించారు.గ్రామాల్లో వానకాలం సాగుపై రైతన్నలకు సూచనలు,సలహాలు ఇచ్చి అవగాహన కల్పిస్తున్నమన్నారు. ప్రధానంగా విత్తనశుద్ధి,మేలు రకం విత్తనంపై రైతులు సందేహాలు నివృత్తి చేసుకుంటున్నారని తెలిపారు. ఎక్కువ మంది రైతులు విత్తన శుద్ధి,మేలైన రకం విత్తనాలు అనుసరిస్తున్నారని కొనియాడారు. అన్నదాతలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# భారత్ సమ్మిట్ లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా జరుగుతున్న భారత్ సమ్మిట్లో మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తనబివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-04-2025)MA_times of varha main (13-2).qxd 4/27/2025 5:43 AM Page 4



# పోలీసులకు పిర్యాదు చేసారని దాడులకు పాల్పడుతున్నారు..!

### సీపీకి పిర్యాదు చేసిన బాధితుడు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన ఓ కుటుంబ సభ్యులకు ఇదే గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులతో ప్రాణ హానివుందని,వీరిబారినుండి తనకు రక్షణ కల్పించి తనను తన కుటుంబాన్ని కాపాడాలని కోరుతూ దర్మారం గ్రామానికి చెందిన సుండు సతీష్ అనే వ్యక్తి శనివారం జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్యకు పిర్యాదు చేశారు. వివరాలు ఇలా వున్నాయి. దర్మారం గ్రామానికి చెందిన సుండు సతీష్ అనే వ్యక్తి తన పొలం గట్లపై వున్న చెట్లను ఇదే గ్రామానికి చెందిన సుండుయాదగిరి,అనే వ్యక్తి నరికి వేశారని తాను జిల్లా అటవీశాఖ అధికారులకు పిర్యాదు చేశానని దీంతో అటవీ శాఖ అధికారులు చెట్లు నరికిన వ్యక్తికి జరిమాన విదించారని పిర్యాదులో పేర్కొన్నారు.దీంతో తనపై కక్ష గట్టిన సుండు యాదగిరి,అరున్ కుమార్, సుండు నర్సయ్య అనే వ్యక్తులు తనను చంపడానికి యత్నిస్తున్నారని, వీరిపై చర్యలు చేపట్టి తన కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.ఇప్పటి వరకు తనపై తన ఇంటి పై రెండు సార్లు దాడి చేశారని, ఈ నెల 25న గొడ్డలి గడ్డపారతో వచ్చి తన ఇంటిపై దాడి చేశారని,తనపై కూడా దాడికి యత్నించగా స్తానికులు అడ్డుకున్నరని ఆయన పిర్యాదులో పేర్కొన్నారు. గ్రామానికి చెందిన యాదగిరి,అరున్ కుమార్ కు సుండు నర్సయ్య సహకరిస్తూ,తనను చంపాలని ప్రోత్సహిస్తున్నాడని, చంపితే బెయిల్ పై బయటికి తీసుక వస్తా అంటూ వారిని రెచ్చ గొడుతూ, దాడికి వుసి గొల్పుతున్నాడని సిపికి ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. సుండు నర్సయ్య అనే వ్యక్తి తనపై పలుమార్లు దాడులకు పాల్పడ్డాడని,ఆయనపై పలు మార్లు పోలీసులకు పిర్యాదు చేయగా కేసులు కూడా నమోదు అయ్యాయని ఆయన తెలిపారు. పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని సుండుయాదగిరి, అరున్ కుమార్ ను తనపై దాడులకు ఉసిగొల్పు తున్నాడని పిర్యాదులో పేర్కొన్నాడు.ఈ విషయమై , తనపై దాడులకు సంబందించిన వీడియోలను ఎడపల్లి పోలీసులకు ఇచ్చి పిర్యాదు చేసినా ఎడపల్లి పోలీసులు చర్యలు చేపట్టడం లేదని అందుకే తాను పోలీస్ కమీషనర్ ను ఆశ్రయించానని సుండు సతీష్ తెలిపారు.

# లీవింగ్ వేత్తనాల సాధన, ఈపీఎఫ్ పెన్షన్ రూ.9వేల సాధన కోసం పోరాడుదాం

### టి యు సి ఐ మే డే పిలుపు, మే డే పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ నందిపేట్



ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా 139వ మేడే పోస్టర్లను నందిపేట్ మండల కేంద్రంలో, సి. హెచ్. కొండూర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూసీఐ నందిపేట్ మండల ప్రధాన కార్యదర్శి సాయరెడ్డి మాట్లాడుతూ, దేశంలో కోట్లాది మంది శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ జిల్లాలో 139వ మేడే జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల టియుసిఐ నాయకులు హరిదాసు, విఠల్, బాలు, లక్ష్మి, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిపై రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో వారి కాండిల్ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ, మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. గాంధీచౌక్ నుంచి స్థానిక కలెక్టర్ గ్రౌండ్ వరకు నిశ్శబ్ద దీప యాత్ర–ఐక్యతకు పిలుపునిచ్చారు. జమ్మూ కశ్మీర్‌లో ఇటీవల ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో పర్యాటకులు తీవ్రంగా గాయపడి, కొందరు మృత్యువాత పడ్డ విషయంపై తీవ్ర సంతాపం ప్రకటించారు. ఈ మానవత్వాన్ని వదిలిపోయిన సంఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోన్న నేపథ్యంలో అమరుల ఆత్మకు శాంతి కలగాలని, గాయపడిన వారికి మనోధైర్యం కలిగించాలని, దేశ ప్రజలలో జాతీయచైతన్యం పెరగాలని ఆకాంక్షిస్తూ రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో కాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మౌనంగా దీపాలను వెలిగించి, అమరుల ఆత్మలకు నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను మరిచిపోలేమన్నారు. ఉగ్రవాదాన్ని ఖండించాలని, మన జాతీయ భద్రతను మరింత పటిష్టం చేయాలని నినదించారు. అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మనదేశం ఎదుర్కొంటున్న ఇలాంటి క్రూరమైన ఘటనలపై ప్రతి పౌరుడు స్పందించాలన్నారు. కేవలం సోషల్ మీడియాలో మాత్రమే కాకుండా నిజమైన చైతన్యం ప్రజలలో రావాలన్నారు. అమాయక ప్రజలపై జరిగిన దాడి దేశమంతటా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ప్రజలలో అవగాహన పెంచడానికి, దేశభక్తిని బలపర్చడానికి ఒక మంచి ప్రయత్నంగా నిలిచిందన్నారు. రోటరీ క్లబ్ ఈ విధంగా సామాజిక అంశాలపై స్పందిస్తూ ముందడుగు వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

### గులాబీ కండువాతో పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బిగాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పరిధిలో నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. రథోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పలువురు గులాబీ దళంలో చేరారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 35వ డివిజన్ సంబంధించిన నరేష్ ఆధ్వర్యంలో సుమారు వందమంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులు సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ దండు నీతి కిరణ్, విఠల్ రావు, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, రవి చందర్, సత్య ప్రకాష్, దండు శేఖర్, ఏనుగందుల మురళి, దారం సాయిలు, నవీద్ ఇక్బాల్, ఇమ్రాన్ షహజాద్, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ జట్టు ఎంపికలు పూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపికల ప్రక్రియ పూర్తయింది. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు కల్లడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్స్ సెలక్షన్స్ నిర్వహించినట్లు నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ వెల్లడించారు. ఈ ఎంపిక ప్రక్రియకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల నుంచి కుమారు 50 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. ఈ ఎంపికల ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన ఈ జిల్లా జట్టును తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి 30 వరకు ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించబోయే తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి హాజరై అదిలాబాద్ జిల్లా మందమర్రిలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీలలో ప్రాతినిధ్యం వహించే జిల్లా జట్టు ఇదే స్ఫూర్తితో రెట్టింపు ప్రతిభ నైపుణ్యతలను ప్రదర్శించి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్ బాల్ సంఘ సభ్యులు బాబురావు, ఫిజికల్ డైరెక్టర్ సదమస్తుల రమణ, పి ఈ టి లు సౌజన్య, సంజీవ్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి..

### కాశ్మీర్ మారణకాండ కు సంతాపంగా మూసాపేట్ లో శాంతియుత ర్యాలీ...

### తూము శ్రావణ్ కుమార్ మాజీ కార్పొరేటర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన అమరులకు సంతాపంగా మూసాపేట్ చౌరస్తా నుండి జనతా నగర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శాంతియుతంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉగ్రవాదులు అమాయకపు ప్రజలు ప్రాణాలు తీయడం పిరికిపంద చర్య అని అన్నారు.దాడికి కారణమైన వారిని గుర్తించి ఏరివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.మతాల మధ్య చిచ్చు పెట్టి భారతదేశాన్ని విడదీయాలనే ఉద్దేశంతో ఉగ్రవాదులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని అని అభిప్రాయపడ్డారు. భారతీయులంతా ఐక్యంగా ఉండి ఉగ్రవాదం పై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబు రావు,డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్,నపారి చంద్రశేఖర్, పంచశీల శ్రీనివాస్, నర్సింగ్ రావు, బాబు రావు, తుకారాం ,ఇనుగంటి రాజు, అరుణ్, జైరాజ్, రాము,వీరాచారి, చిరంజీవి, రమేష్, రాకేష్,కృష్ణ, నరేష్, లింగం ,పవన్, రవీందర్, కిరణ్ ,అక్షయ్, మారుతి,రంజిత్,హరిత, శాంత, రమాదేవి, ఉమాదేవి, అనురాధ,శారద, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆది ప్రవీణ్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదే ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా బాధితుడు దాసరి క్రాంతికి అందజేశారు. తెలంగాణా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా క్యాబినెట్ హోదాతో గల తెలంగాణా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలంగాణా ప్రభుత్వానికి చేసిన సిఫార్సు మేరకు దాసరి క్రాంతికీ యాక్సిడెంట్ అయి ఒక చేతు నుజ్జు నుజ్జు అయి వున్నా ఖర్చు విషయంలో దాసరి క్రాంతికి రూ. 60వేలు మంజూరు అయిన చెక్ వచ్చింది. ఆ చెక్ నూ మహమ్మద్ అలీ షబ్బీర్ సాబ్ క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదే ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా బాధితుడు దాసరి క్రాంతి కి ఆ చెక్ ను అందజేశారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గం రమేష్, పాశకంటి మహేష్, మహమ్మద్ అలీ షబ్బీర్, పీఏ గుడుమల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్..రండి -తరలిరండి

### రజతోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం ..రోజాదేవి రంగారావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి 27 ఆదివారం బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఎలుకతుర్తి క్రాస్ రోడ్ వరంగల్ నందు జరిగే సభకు వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్, హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎర్రవెల్లి సతీష్ రావు, మల్లారెడ్డి, రామకృష్ణ, పి శ్రీకాంత్ ముదిరాజ్, బిఎస్ఎన్ఎల్ కిరణ్ యాదవ్, గోపు శ్రీనివాస్, రోజా, అల్లావుద్దీన్ పటేల్, శ్రీకాంత్ యాదవ్, నక్క శ్రీనివాస్, కలీం, సంజీవరెడ్డి, సుబ్బరాజు, తదితరులు కలిసి నియోజకవర్గము నుండి సుమారు 5000 మంది 100 బస్సులు 200 వెహికల్స్ లో వెళ్లడానికి భారీగా ఏర్పాటు చేయడం జరిగిందని ఉద్యమకారులు సీనియర్ నాయకులు కేసీఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు వచ్చి 25వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు రావలసిందిగా కోరారు.

# పహల్గాం మృతులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సిపిఐ, ఎఐటియుసి- ఏఐఎస్ఎఫ్ ల ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతదేశ టూరిస్టులు అమాయక ప్రజలపై జరిపిన కాల్పులకు నిరసనగా, కాల్పుల్లో అమరులైన వారికి సంఘీభావంగా రైల్వే స్టేషన్ దగ్గర గల పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించి ఎన్టీఆర్ చౌరస్తా అమరులైన భారత పౌరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నగర కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు అమాయకులైన భారత దేశ ప్రజలపై టూరిస్టులపై దాడి చేయడానికి భారతదేశంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. కుల మతాలకతీతంగా ఉన్న లౌకిక భారతదేశంలో ఇటువంటి దాడులకు సహించేది లేదన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు గతంలో కూడా ఈ రకమైనటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడిన అనుభవాలు ఉన్న భారతదేశ నిఘా వ్యవస్థ ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ దాడికి రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్యాలు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సఖ్యత లేకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోందన్నారు. భారతదేశంలో నిత్యం ప్రజా సమస్యలపై గిరిజన సమస్యలపై ఈ దేశ సంపదను దోచుకుంటున్న ప్రజల ఆస్తులను దోచుకుంటున్న వారికి వ్యతిరేకంగా పనిచేసే నక్సలైట్ల పై ఉన్న శ్రద్ధ భారత ప్రభుత్వానికి సరిహద్దులపై లేకపోవటం సిగ్గుచేటు అన్నారు. భారతదేశంపై ఏ ఉగ్రవాద సంస్థ అయినా ఎవరు దాడులకు పూనుకున్న సహించేది లేదన్నారు. భారత ప్రభుత్వం ఇప్పటికైనా నిఘా వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజలపై దేశంపై దాడికి పోనుకున్న వారిని వదిలిపెట్టొద్దని వారికి కూడా మన అమాయక ప్రజలు బలైనట్టుగా అదే రీతిలో గుణపాఠం చెప్పడానికి భారత ప్రభుత్వం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో ఉగ్రవాద సంస్థలు ఇతర దేశాలు దాడులకు సిద్ధపడితే సిపిఐ పార్టీగా ప్రజా సంఘాలుగా భారతదేశ సమగ్రత కోసం ఏ ప్రభుత్వానికైనా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కే. గంగాధర్, సఖి, సురేష్, ఏఐటీయూసీ నాయకులు పి. నర్సింగరావు, టి. చక్రపాణి, పిన్నెల హనుమాన్లు, అజీజ్, భానుచందర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రఘురాం నాయక్, అంజలి, నగర పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బి.ఆర్.ఎస్ రజతోత్సవ సన్నాహాక సభ

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బిఆర్ఎస్ రజతోత్సవ సభ నేడు వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు మండల కేంద్రంలో ఉన్న మారుతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి లక్షలాదిగా తరలివెళ్లి బి ఆర్ ఎస్ రజతోత్సవ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సమస్యలు సమయానుకూలంగా పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్ భరత లక్ష్మి
- సమస్యల చిట్టవిప్పిన బార్ అధ్యక్షుడు సాయరెడ్డి
- నిజామాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




న్యాయవ్యవస్థ సాఫీగా విధులు నిర్వహించడానికి బార్ అండ్ బెంచ్ రథ చక్రాలలాంటివని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్ భరత లక్ష్మీ తెలిపారు. జ్యూడిషియరీ సమానస్థాయిలో పయనించడానికి అదే స్థాయిలో రెండు చక్రాలు వెళ్ళినప్పుడు మాత్రమే న్యాయసేవలకు పరిపూర్ణత చేకూరుతుందని ఆమె అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని పిపి గంగారెడ్డి మెమోరియల్ హాల్ లో నిర్వహించిన నిజామాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో జడ్జి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రధానోపన్యాసం చేశారు. నూతన బార్ కార్యవర్గపు కాలంలో నూతనోత్సావాలే వెల్లివిరియాలని ఆమె ఆకాక్షించారు. జిల్లాకోర్టు అవసరాలకు అనుగుణంగా, వాహనాల రద్దీ, కక్షిదారుల రాకపోకలు పెరిగినందున మరింత ఖాళీ స్థలం కావలసిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ తో మాట్లాడం జరిగిందని, ప్రభుత్వ భూమి జిల్లా న్యాయవ్యవస్థకు చేకూరుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. న్యాయవాదుల సహకారంతో ఓల్డ్ సివిల్, క్రిమినల్ కేసులు, గుర్తించిన కేసులు త్వరితగతిన పరిష్కారం కాగలవని ఆమె అన్నారు. న్యాయవ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచి ముందుకు నడిపించాల్సింది న్యాయవాదులేనని ఆమె పేర్కొన్నారు. తాను నూతనంగానే బదిలీపై వచ్చానని, రాగానే నూతన బార్ అసోసియేషన్ తన సమక్షంలో కొలువుతీరడం శుభసంకేతమేనని జిల్లాజడ్జి భరత లక్ష్మీ వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో బార్ సంపూర్ణ సహాయ, సహకారాలు అందించాలని ఆమె కోరారు. బార్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి మాట్లాడుతూ కోర్టుల సంఖ్య పెరిగిందని, దాంతోపాటు మోటారు వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న మూలంగా జిల్లాకోర్టు కు ఆనుకుని ఉన్న విద్యాశాఖ స్థలాన్ని పరిశీలించాలని విన్నవించారు. జిల్లాకోర్టు లో లిఫ్ట్ లు సరిగా పనిచేయని కారణంగా మూడంతస్తుల భవనం ఎక్కడం దిగడం కష్టంగా ఉన్నదని అన్నారు. సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే పెద్దలు జిల్లాజడ్జి అని, బార్ అండ్ బెంచ్ సంబందాలలో నూతన అధ్యాయం లిఖించడానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. నూతన బార్ కార్యవర్గానికి ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తానని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి తెలిపారు. బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు కర్తవ్యాలను గుర్తు చేసుకుంటూ కార్యాచరణతో బార్ అండ్ బెంచ్ కలిసికట్టుగా ఉండి న్యాసేవలు అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు శ్రీనివాస్, ఆశాలత, జూనియర్ సివిల్ జడ్జిలు ఖుష్బూ ఉపాధ్యాయ్, గోపికృష్ణ, శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

### కొలువుతీరిన "బార్" నూత కార్యవర్గం..

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ నియమించిన నిజామాబాద్ బార్ అడ్ హాక్ కమీటీ చైర్మన్ ఆకుల రమేష్, సభ్యులు బాస రాజేశ్వర్, నరసింహ రెడ్డి, శ్రీహరి ఆచార్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రధాన అధికారి జె. వెంకటేశ్వర్ ఎన్నికైన బార్ అధ్యక్షుడు సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజ్, ఉపాధ్యక్షులు దిలీప్, సురేష్, సంయుక్త కార్యదర్శి ఝాన్సీ రాణి, కోశాధికారి నారాయణ దాసు తదితరులకు ఎన్నికైన అధికారిక ధ్రువపత్రాలు అందజేశారు.

### నూతన జడ్జిలకు స్వాగతం పలికిన బార్

నిజామాబాద్ అదనపు (మహిళ కోర్టు) జిల్లా జడ్జి గా నియమితులైన హరీష, సీనియర్ సివిల్ జడ్జిలుగా బదిలీపై వచ్చిన ఉదయ భాస్కర్ రావు, సాయిసుధ లకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ పూలమాలలు అందజేసి స్వాగతం పలికారు. ఆదరించండంలో, ఆదరణ చూపడంలో ఆచరశీలంగా ఉంది, న్యాయ స్థానాల పనితీరుకు బార్ అండగా ఉంటుందని బార్ అధ్యక్షుడు సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజ్ న్యాయమూర్తులకు తెలిపారు.

## టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందన

## ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించిన అధికారులు




ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సుభాష్ దగ్గర ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కల వల్ల కరెంటుకు అంతరాయం ఏర్పడుతుందని 'టైమ్స్ ఆఫ్ వార్త'లో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ అల్లుకున్న తీగలను, పిచ్చి మొక్కలను తొలగించి అంతరాయం కలగకుండా చేసినందుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు విచారణ (సర్వే), నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- రాజీవ్ యువ వికాసం పథకం లబ్దిదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి
- ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చెయ్యాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఇందిరమ్మ ఇండ్ల సర్వే, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మండలాల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్‌లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు.క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని, అర్హులైన లబ్ధిదారులు లిస్ట్ సిద్ధం చేయాలని సూచించారు. వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ప్రకారం కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక అధికారులు సూపర్వైజ్ చెయ్యాలని ప్రతీ రోజూ నివేదికలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తులను పరిశీలించి, యూనిట్స్ ప్రకారం వేరు వేరు గా సిద్ధం చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేయాలని, మిగిలిన వారికి స్వయంగా ఫోన్, చేసి పొడిగించిన ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోనేల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, గృహ నిర్మాణ పీడీ రాజయ్య, డీఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు,బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, మండలాల ప్రత్యేక్య అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన పగడాల రాధాకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగిలిగొండ గ్రామంలో మార్కపూడి వీరబాబు-రాణి దంపతుల కుమార్తె చెవిపోగు కుట్టుట కార్యక్రమం మరియు కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు పగడాల రాధాకృష్ణ, చాట్ల రాజశేఖర్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించినారు .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి ,ఏపూరి సత్యం, కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిని లక్ష్మయ్య ,పంది మురళీకృష్ణ ,గడ్డం రామారావు, మార్కపూడి వెంకటి ,పంది కృష్ణయ్య తదితరులు పాల్గొని చిన్నారు లను ఆశీర్వదించినారు.

## భూసార పరీక్షల విశ్లేషణ గురించి అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ, డిజిటల్ గ్రీన్ ఎనర్జీ ఆధ్వర్యం లో భూసార పరీక్షలా ఆవశ్యకత గురించి రైతులకు సదస్సు ఏర్పాటు చేసి భూసార పరీక్షల విశ్లేషణ గురించి అవగాహన కల్పించి విశ్లేషణ పత్రాన్ని అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస మాట్లాడుతూ రైతులు ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరుతున్నారు. ఈ విధంగా భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమిలో ఉన్న పోషక విలువలు గురించి తెలుసుకోవడం జరుగుతుంది. ఎరువులు ఎంత మేర వాడాలన్నది భూసార పరీక్షల ద్వారా తెలుసుకోవడం జరుగుతుంది అని వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ ఎనర్జీ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు రాము, తేజ, కళ్యాణి, అయోష ,ఫాతిమా, తాహ్యానౌసింగ్ , రైతులు పాల్గొనడం జరిగింది.

## మహాసభకు సమాయత్తం అవుతున్న బిఆర్ఎస్ క్యాడర్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

బిఆర్ఎస్ పార్టీ 25 వ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామం లోని బిఆర్ఎస్ పార్టీ దిమ్మలకు రంగులు వేసి ముస్తాబు చేసి వరంగల్లోని ఎలుకతుర్తి మహాసభకు సమాయత్తం అవుతున్న ప్రొద్దుటూరు బిఆర్ఎస్ పార్టీ క్యాడర్.

## తుంగతుర్తి మండలంలో సన్నవడ్ల కోలుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి


### ఆదర్శ రైతుల రాష్ట్ర అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో ఏదో ఒక గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రభుత్వం ప్రారంభించాలని ఆదర్శ రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మండలం లో సన్న వడ్ల కొనుగొలు కేంద్రం లేకపోవడం మూలంగా సన్నవడ్లు పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకపక్క ప్రభుత్వం సన్న వడ్లు పండించండి బోనస్ ఇస్తామని పేర్కొంటూ మరోపక్క తుంగతుర్తి మండలం లో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. మండలంలో సన్న ఒడ్లు పండించిన రైతులు పక్క మండలమైన మద్దిరాల కేంద్రానికి తీసుకువెళ్లటం అనేది రైతులకు చాలా వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని దాదాపు 20 కిలోమీటర్లు మద్దిరాలకు వెళ్లడం అక్కడ పండించిన వడ్లను తూర్పాల పట్టడం మ్యాచర్ వచ్చేంతవరకు ఎండబెట్టడం చాలా సమస్యలతో కూడుకున్న పని కాబట్టి అధికారులు దీనిపై సత్వరమే స్పందించి తుంగతుర్తి మండలంలో రావులపల్లి వెంపటి గొట్టిపర్తి ఎన కుంట తండా మానాపురం తూర్పుగూడెం ఈ విలేజ్ మధ్యలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సింది గా అధికారులను కోరుకుంటున్నామన్నారు.

## తుడుం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన పెంట్యాల



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ప్రొద్దుటూరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తుడుం వెంకటేశ్వర్లు (బోరింగ్ వెంకటి) కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. తుడుం వెంకటేశ్వర్లు( బోరింగ్ వెంకటి) కుటుంబాన్ని పరామర్శించి తుడుం వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న చింతకాని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య , పొద్దుటూరు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాపినేని రంగారావు, పొద్దుటూరు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-04-2025)MA_times of varha main (13-2).qxd 4/27/2025 5:43 AM Page 6

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు

- ఏటా భూ రికార్డుల ఆధునీకరణ
- రైతులకు ఉచిత న్యాయ సేవలు
- భూభారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి (ఆర్.ఓ.ఆర్ – 2025) నూతన చట్టం ద్వారా భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఆధార్ తరహాలోనే భూ కమతాలకు భూదార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. నిర్దిష్ట గడువులోపు భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందన్నారు. మాక్లూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో శనివారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. ఇదివరకు అమలులో ఉన్న ధరణితో పోలిస్తే, రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని అన్నారు. భూధార్ నెంబర్ కేటాయిపు వల్ల భూ ఆక్రమణలకు, అనవసర వివాదాలకు అవకాశం ఉండదని, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు, భరోసా లభిస్తుందన్నారు. భూముల రికార్డులలోని పొరపాట్లను పరిష్కరించేందుకు ధరణిలో అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా అలాంటి సమస్యలు పరిష్కరించుకునే వెసులుబాటు కల్పిస్తూ నూతన చట్టంలో అవకాశం కల్పించారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆ అర్జీలను 60 రోజుల వ్యవధిలో పరిష్కరిస్తారని సూచించారు. ఒకవేళ రైతులు సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందన్నారు. గతంలో ధరణి వల్ల భూ వివాదాల పరిష్కారం కోసం సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ, రెవెన్యూ కోర్టుల వల్ల చాలా వరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని అన్నారు. రెండంచెల అప్పీలు వ్యవస్థతో పాటు సీసీఎల్ఏ కు రివిజన్ అధికారాలు కల్పించారని సూచించారు. అప్పీలు చేసుకున్న చిన్న, సన్నకారు, పేద వర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు.



గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని, కొత్త ఆర్ఓఆర్ చట్టంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్ర విచారణ జరిపిన తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తారని వివరించారు. ఈ చట్టం లో నివాస స్థలాలు, గ్రామకంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. సుదీర్ఘ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న సుమారు 9 లక్షల సాదాబైనామా దరఖాస్తులకు భూభారతి చట్టం ద్వారా క్రమబద్ధీకరించుకునే అవకాశం ఏర్పడిందని, హై కోర్టు విధించిన స్టే ఉత్తర్వులు తొలగిన మీదట వీటిని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల ఆధునీకరణ చేస్తారని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ నూతన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, 17 రాష్ట్రాలలో నిపుణులు సమగ్ర అధ్యయనం చేసి, అన్ని రకాల భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఉపయుక్తంగా ఉండేలా ప్రభుత్వం భూభారతి నూతన చట్టం రూపొందించిందని తెలిపారు. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదని, నూతన చట్టంతో అధికార వికేంద్రీకరణ జరిగి కింది స్థాయి అధికారులకు కూడా అధికారాలు కల్పించారని తెలిపారు. ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. నిర్ణీత గడువు లోపు దరఖాస్తులను పరిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సదస్సులలో నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, మార్కెట్ కమిటీలు, పీఏసీఎస్ చైర్మన్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బిగాల ఉత్సాహంగా స్టెప్పులు..

- దాండియా డాన్సులతో అలరించిన గులాబీ శ్రేణులు
- గులాబీ టీషర్టులతో కార్యకర్తల హంగామా

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రజతోత్సవ వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా ఉత్సాహంగా పాల్గొని స్టెప్పులు వేశారు. నాయకులు, కార్యకర్తలు గులాబీ టీ షర్టు వేసుకొని హంగామా చేశారు. డీజే పాటలతో డాన్సులు వేశారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల కార్యకర్తలతో స్టెప్పులు వేశారు. "సారే రావాలి – మళ్లీ కెసిఆర్ రావాలి" అంటూ పాటలతో కేకలతో అదరగొట్టారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నీతూ కిరణ్, విఠల్ రావు, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, రవి చందర్, సత్య ప్రకాష్, దండు శేఖర్, ఏనుగందుల మురళి, దారం సాయిలు, నవీద్ ఇక్బాల్, ఇమ్రాన్, మతీన్, తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

## ఎన్సీఏ అధ్యక్ష కార్యదర్శులు చంద్రసేన్ రెడ్డి, వెంకట్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు నిర్వహించే ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి. చంద్రశేఖర్ రెడ్డి, ఎం. వెంకటరెడ్డి తెలిపారు. ఈ శిబిరం ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జిల్లా కేంద్రంలోని దుబ్బ లో గల గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించబడుతుందన్నారు. ఈ శిబిరంలో పాల్గొనే క్రీడాకారులు తెల్లని క్రికెట్ దుస్తులు, క్యాన్వాస్ షూషూ, క్రికెట్ కిట్ తమ వెంట తీసుకొని రావాలన్నారు. ఈ శిక్షణలో పాల్గొనే క్రీడాకారుల వయసు 12 సంవత్సరాలు పైబడి 25 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు. మిగతా వివరాలకు కోచ్ నయీమ్ 8106060600 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత పరిపాలన పట్ల తస్మాతూ జాగ్రత్త

## బిఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యాల

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కాంగ్రెస్ పార్టీ వారు ఎలక్షన్ ముందు ప్రకటించిన గ్యారెంటీలు. ఈ పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ,ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15,000 పెట్టుబడి సాయం. ఏటా వ్యవసాయ కూలీలకు రూ. 12,000 ఆర్థిక సాయం, ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటిస్థలం. విద్యా భరోసా కార్డు కింద విద్యార్థులకు రూ. 5 లక్షల పరిమితితో వడ్డీ రహిత ఆర్థిక సాయం అందజేసి కాలేజీ ఫీజులు, కోచింగ్ ఫీజులు, విదేశీ చదువుల ఫీజులు, విదేశీ ప్రయాణ ఖర్చులు, ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్ కొనుగోలు, హాస్టల్ ఫీజులు, ల్యాప్‌టాప్, పరీక్ష ఫీజులు, పరిశోధనా పరికరాలు , స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, ఇతర విద్యా సంబంధిత చెల్లింపులు చేసుకొనేలా సాయం. పింఛనుదారులకు నెలకు రూ. 4,000 పింఛనుఆరోగ్య శ్రీ కింద రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయంపైన పేర్కొన్న హామీలను ఏ ఒక్కటి చేయకపోగా ఇంక ఆడబిడ్డలకు స్కూటీలు, ఉద్యోగాలు లేని యువతకు నిరుద్యోగ భృతి, లక్షల ఉద్యోగాలు కల్పిస్తామంటూ అధికారంలో కి వచ్చాక ప్రజలను మోసం చేసి అబద్ధాల పాలనతో కాలం వెళ్లదీస్తుంది. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ 18 నెలల పరిపాలన లో ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరానికి 17500 రూపాయలు రైతులకు అందవలసిన సహాయాన్ని ఎగవేసింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంకా బిఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడవటం సిగ్గుచేటు. ఇప్పటికన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రైతులకు చేయవలసిన రెండు లక్షల రుణమాఫీ మరియు రైతు భరోసా డబ్బులు చెల్లించి రైతులకి అండగా ఉండాలనీ బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పరిపాలన పట్ల తెలంగాణ సమాజం మరియు ప్రజలు తిరగబడే రోజులు అతి దగ్గరలో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియజేస్తు. తెలంగాణ ప్రజలను కూడా కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పరిపాలన పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటున్నానని పెంట్యాల పుల్లయ్యకోరినారు.



# ఎమ్ఎస్సిఫారంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..

## అంబేద్కర్ సేవలు,ఆశయా సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఎడపల్లి మండలంలోని ఎమ్ఎస్సిఫారం గ్రామంలో దళిత నాయకులు పెద్ద ఎత్తున అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు నివాళులర్పించారు. ఈమేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దళిత సంఘం మండల అధ్యక్షుడు సూర్యకాంత్ గ్రామంలోని ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జండాను ఆవిష్కరించారు. ఆయన అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దళిత



సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు సూర్యకాంత్ మాట్లాడుతూ... డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14నుంచి 30 వరకు ఉత్సవాలు కొనసాగనున్న నేపథ్యంలో శనివారం గ్రామంలోని దళిత సోదరులతో డిజే సౌండ్ తో ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ సేవలు,ఆశయా సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్ష్యుడు కుమార్,క్యాషియర్ నాగరాజు, అశోక్ బాగేవాన్,దయానంద్ సోలాంకే, గౌతమ్ కంబ్లె, సభ్యులు బాబు,రకంరాజు,గంగాధర్, పరిచిత్, ప్రదీప్, యశ్వంత్,గంగాధర్, నగేష్,మహిళలు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తిలో యాదవుల ఆరాధ్యదైవమైన సౌనమ్మ పండగ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో యాదవుల ఆరాధ్య దైవం సౌనమ్మ తల్లి పండుగకు జిట్టి పోయడం సందర్భంగా మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం యాదవులకు నివాసంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి సామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కాళేశ్వరం కథ తెలుస్తది: మంత్రి కోమటిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



కాళేశ్వరం ప్రాజెక్టు కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. తెలివి ఉన్న వారెవరైనా కాళేశ్వరం ప్రాజెక్టు చేపడతారా ? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా గత పాలకులు మాట్లాడారు. కానీ, ఇప్పుడు మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందన్నారు. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పినా పట్టించుకోలేదని, తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందనే పక్కన పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు.

# రాష్ట్రంలో మహిళా సాధికారత..

(మొదటి పేజీ తరువాయి)..

ప్రభుత్వ ఉద్యోగా లను భర్తీ చేశామన్నారు. ఏడాదిలోనే రాష్ట్రానికి రూ. 2.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులను ఆకర్షించామని వివరించారు.

## రాష్ట్రంలో మహిళా సాధికారత..

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్న లక్ష్యం నిర్దేశించుకున్నామని సీఎం చెప్పారు. సోలార్ పవర్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులకు మహిళలను యజమానులను చేశామన్నారు. తొలి ఏడాది 4,50,000 కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 22వేల కోట్లు అందించనున్నామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని.. ఇందుకోసం 15 నెలల్లో రూ. 5వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం పథకాలనూ వివరించారు. మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్‌కు కాలుష్యం నుంచి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. భవిష్యత్తులో మూసీ హైదరాబాద్ నగరానికి అతిపెద్ద ఆకర్షణ గా మారి వేలాది మందికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లో 30వేల ఎకరాల్లో ప్రపంచస్థాయి నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

# యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి ప్రభుత్వ కృషి


(మొదటి పేజీ తరువాయి)..

దేశీయ జల మార్గాల ద్వారా సరకుల రవాణా 2014లోని 18 మిలియన్ టన్నుల నుంచి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని, జాతీయ జలమార్గాలు ఐదు నుంచి పదికి, వాటి నిడివి 2700 కిమీ నుంచి 5000 కిమీకి చేరుకున్నాయని తెలియజేశారు. వృద్ధి సమ్మిళితం కావడమే భారీ హైలైట్ అని, మహిళల భాగస్వామ్యం ప్రతి రంగంలో పెరిగిందని ప్రధాని చెప్పారు. ఈ ఏడాది యుపిఎస్‌సి పరీక్షలో ఐదుగురు అగ్రశ్రేణి అభ్యర్థుల్లో ముగ్గురు మహిళలని, 90 లక్షల స్వయంసహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జిలు)లో పది కోట్ల మందికి పైగా మహిళలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. భారత మహిళా శక్తి అధికార యంత్రాంగం నుంచి రోదసి, వైజ్ఞానిక రంగాలలో కొత్త పుంతలు తొక్కుతున్నదని, గ్రామీణ మహిళల సాధికారతపై కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తోందని ఆయన చెప్పారు. ఈ దశాబ్దంలో టెక్నాలజీ, డేటా, ఆవిష్కరణల రంగాల్లో భారత వృద్ధికి యువత దోహదంచేసిందని, రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీల్లో దేశం అగ్రగామిగా ఉందని మోడీ తెలియజేశారు. దేశ నిర్మాణానికి యువత చురుకుగా తోడ్పడుతుండగా దేశం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్నదని, ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. దేశంలోని యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు వృద్ధి చెందేందుకు తన ప్రభుత్వం ప్రతి ఒక్క చర్యా తీసుకుంటున్నదని మోడీ చెప్పారు. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, అవి యువతకు కొత్త అవకాశాలు సృష్టిస్తున్నాయని, వారి ప్రతిభ ప్రదర్శనకు బహిరంగ వేదిక అవుతున్నాయని తెలిపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఇసుక పర్మిషన్ ఒకచోట! ఎత్తేది మరోచోట!





**టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక మన పాలసీ ఇసుక రిచ్ పర్మిషన్ ఒకచోట ఇస్తే ఇసుక ఎత్తేది మాత్రం మరోచోట అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో మన ఇసుక మన పాలసీ ఇసుక రిచ్ కు అనుమతి ఇచ్చింది. ఇసుక రిచ్ నిర్వహణకు ప్రత్యేకంగా సాండ్ రిచ్ ఆఫీసర్లను నియమించి ఇసుక పాలసి లో అవకతవకలు జరగకుండా చూసుకునే బాధ్యతను వారికి అప్పజెప్పింది. కానీ అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్ఆర్ ఓ మాత్రం అవేమి తమకు పట్టినట్టు వ్యవహరి స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో పర్మిషన్ ఉంటే నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం శివారులో ఇసుక ఎత్తడం ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత జిల్లా అధికారుల స్పందించి రీచ్ లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో మహిళా సాధికారత..

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. ముందుకు వెలుతున్నాం.. మా మిషన్‌లో మీరూ చేరండి
- మీ నైపుణ్యాలను మాతో పంచుకోండి
- 'తెలంగాణ రైజింగ్' బ్రాండ్ అంబాసిడర్లుగా రాష్ట్ర గొప్పతనాన్ని
- భారత్ సదస్సులో ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ప్రజల ఆకాంక్షల కు అనుగుణంగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజానికి ఇప్పుడే పని మొదలు పెట్టామని.. చేయాల్సింది ఇంకా చాలా ఉందని చెప్పారు. ప్రజల జీవితాలను మార్చేందుకు తాము చేపట్టిన మిషన్‌లో చేరాలని అందరినీ ఆహ్వానిస్తున్నానని 'భారత్ సదస్సు'లో పాల్గొన్న దేశ విదేశాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. "మీ అనుభవం, పరిజ్ఞానం, నైపుణ్యాలను మాతో పంచుకోండి.




మీరే 'తెలంగాణ రైజింగ్' బ్రాండ్ అంబాసిడర్లుగా మారి తెలంగాణ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పండి" అని కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న భారత్ సదస్సులో శనివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. దేశంలో కుల సర్వే నిర్వ హించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గర్వకారణమని చెప్పారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన మొదటి రాష్ట్రంగా కూడా తెలంగాణ నిలిచిందన్నారు.

### ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదు..

తెలంగాణకు ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని.. ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాల పోరాటం జరిగిందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళల పోరాటం వల్లే తెలంగాణ ఏర్పడిందని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఉద్యమ ఆకాంక్షలు నెరవే రలేదని.. ఆ ఆకాంక్షల సాధన కోసమే ప్రజలు కాంగ్రెసకు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశ చరిత్ర లోనే అతిపెద్ద సంక్షేమ పథకాలను ప్రారంభించామని చెప్పా రు. 2024 ఆగస్టు 15న రూ.20,617 కోట్లతో.. 25లక్షల 50 వేల మంది రైతులను రుణ విముక్తులను చేశామని.. దేశంలోనే ఇది అతిపెద్ద రుణమాఫీ అని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ఏటా ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా, భూమిలేని రైతుకూలీలకు ఏటా రూ.12వేలు సాయం తదితర అంశాలను వివరించారు. భూమిలేని, భూమి ఉన్న రైతులకు కలిపి ఏటా రూ.20,000 కోట్లకుపైగా నిధులు ఇస్తున్నామన్నారు. నాడు భారత తొలి ప్రధాని నెహ్రూ ప్రధానంగా నీటి పారుదల, విద్య అంశాలపై దృష్టి సారించారని.. ఇందిరాగాంధీ రోటీ, కపడా ఔర్ మకాన్ నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రధానులు రాజీవ్ గాంధీ, పీవీ నరసింహా రావు, మన్మోహన్‌సింగ్.. ఆధునీకరణ, అభివృద్ధి, టెలికాం, సాఫ్ట్‌వేర్ వంటి సాంకేతిక విప్లవాలపై దృష్టి సారించారని వివరించారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై పోలీసులు నమోదు చేసిన కేసులో ఫిర్యాదుదారైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జూన్ 13వ తేదీకి వాయిందా వేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా నకిలీ వీడియోలను విడుదల చేశారని ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గతేడాది మే 25న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కేటీఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కేటీఆర్, జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు చేయలేదని టివి రమణరావు తెలిపారు.రాజకీయ కక్షసాధింపులో భాగంగా నమోదైన కేసును కొట్టివేయాలని కోరిన న్యాయవాది రమణారావు కోరారు. వాదన లను విన్న న్యాయమూర్తి పోలీసులు, తీన్మార్ మల్లన్నకు నోటీసులు జారీ చేశారు, పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశిస్తూ విచారణ జూన్ 13కు వాయిదా వేసింది.

# మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదం..

మెదక్ జిల్లా, నర్సాపూర్ మండల ప్రధాన రహదారి చిన్నచింతకుంట టర్నింగ్ వద్ద శనివారం రాత్రి 7 గంటల సమయంలో లారీ, రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం.. కౌడిపల్లి మండలం, వెంకట్రావ్‌పేట గ్రామానికి చెందిన మాల గోపి, అతని భార్య పూజ, కుమారుడు లోకేష్, గోపి వదిన కూతురుతో కలిసి మోటార్ సైకిల్‌పై శివ్వంపేట మండలం, గోమారం గ్రామానికి వెళ్తున్నారు. అదే సమయంలో మెదక్-నర్సాపూర్ ప్రధాన రహదారిలో టర్నింగ్ చిన్న చింతకుంట వద్ద రెండు బైకులు, లారీ ఢీకొన్నాయి. ఒక బైకుపై వెళ్తున్న గోపి, అతని కుమారుడు లోకేష్, గోమారం గ్రామానికి చెందిన అతని వదిన కూతురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ఈ సంఘటనపై ఎస్ఐ బి. లింగంను వివరణ కోరగా ఇంకా పూర్తి వివరాలు తెలియలేదని తెలిపారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్?

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కర్రెగుటల్లో మావోయిస్టు పార్టీ వారం రోజుల నుండి కేంద్ర రాష్ట్ర కమిటీలతో ప్లీనరీ నిర్వహిస్తున్నారన్న సమాచారంతో భారీ ఎత్తున ఆక్టోపస్ బలగాలు గుట్టను చుట్టుముట్టి స్పెషల్ కమాండోస్‌తో ఎన్‌కౌంటర్‌లను కొనసాగిస్తున్నారు. శనివారం రాత్రి వర కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు దాదాపు 25 మంది మావోలను పోలీస్ బలగాలు మట్టుబెట్టాయి. అయి తే, ఎన్‌కౌంటర్ మృతుల సంఖ్య ఎంత అనేది కచ్చితంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. అయితే, మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులతోపాటు ఏరియా దళాలు, నాయకులు భారీ ఎత్తున కర్రెగుట్టలో ఉన్నట్టు రుజువవుతోంది. బుధవారం నుండి మొద లైన అలజడి శని వారం రాత్రి వరకు కాల్పుల వరకు దారి తీసింది. కర్రెగుటల్లో భారీ ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే ఉద్దేశంతో ఆ ప్రాంతానికి చెంది న ఆదివాసీలు మూడువేల మంది వరకు గుట్టపైనున్న మా వోయిస్టుల కోసం రక్షణ కవచంగా గుట్ట మధ్యభాగంలో అడ్డుగా నిలిచారు. వారిని తాకకుండా పోలీస్ బలగాలు ప్రత్యేక హెలికాప్టర్లతో గుట్టపైకి దిగి స్మోక్ బాంబులతో దాడిని ప్రారంభించాయి. ఆ బాంబులతో స్పృహ కోల్పోయిన వారిని కాల్చడం మొదలు పెట్టగా ఆదివాసులు తిరుగుబాటును చేపట్టారు. ఈ తిరుగుబా టులో అధికశాతం ఆదివాసులే పోలీస్ కాల్పుల్లో మరణించి నట్టు తెలుస్తోంది. కొంతమంది పోలీసులు కూడా గాయపడు తున్నట్లు భోగట్టా. కర్రెగుట్టల్లో మారణ హోమం జరుగుతోందని పౌర హక్కుల సంఘాలు నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపుతూ కాల్పుల విరమణ కోసం వారితో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు. అయితే, వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుంటే నక్సలైట్లు, ఆదివాసీలు భారీ ఎత్తున మరణిస్తున్నారనేది రుజువవుతున్నది. నిన్నమొన్నటివరకు ఎర్రగుట్టలో మావోయిస్టు నక్సలైట్లు ఉన్నారా లేరా అనేదానికి ఆధారం లేకుండా ఉంది. శనివారం ప్రొఫెసర్ హరగోపాల్ ఆధ్వర్యంలో పౌరహక్కులు, సంఘాల ప్రతినిధులతో వరంగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మావోయిస్టులకు, ఆదివాసీలకు ప్రాణహాని ఉందని, వెంటనే కేం ద్రం, చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చర్చలు జరపాలని, అక్కడ ఎ లాంటి మారణహోమం జరగకుండా పోలీస్ బలగాలను వె నక్కు రప్పించాలనడం అక్కడి పరిస్థితిని తెలియజేస్తుంది.

### అసలేం జరుగుతోంది..

తెలంగాణచత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో అసలు ఏం జరుగుతుందనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. తెలంగాణచత్తీస్‌గఢ్ అడవుల్లో మావోయిస్టు పార్టీని అంతమొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆక్టోపస్ ఆధ్వర్యంలో ప్రత్యేక మిలటరీ దళాలను మోహరించి నక్సలైట్లను కాల్చిచంపుతున్నారు. ఎక్కడ కూడా కాంప్రమైజ్ లేకుండా వారికున్న సమాచారం మేర కు చత్తీస్‌గఢ్‌లోని ప్రధాన స్థావరాలపై దాడులు చేసి భారీ ఎత్తున నక్సల్స్ నేతలను హత మార్చి, ఆయుధసంపత్తిని స్వాధీనపరుచు కున్నారు. ఐదు రాష్ట్రాల మావోయిస్టులు పో లీసు దాడులను తట్టుకునేందుకు కార్యాచరణ, భవిష్యత్ వ్యూహంపై



చర్చించేందుకు గత వారం కీలకమైన నేతలు దళాలు కర్రె గుట్టల్లో ప్లీనరీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ప్లీనరీ సమావేశాలకు సంబంధించి ఎన్ని రోజు లు నిర్వహించాలి.. అందుకు సంబంధించిన ఆహారం.. ఇతర అవసరాలకు సంబంధించిన సరంజామా మొత్తం నెల రోజులకు సరిపడా సర్దుబాటు చేసుకొని కర్రెగుట్టలోనే ఉంచినట్లు తెలుస్తోంది. ఆయుధాలు, నగదు బంగారంతో సహా మావోయిస్టు కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ నాయకత్వం మొత్తం అక్కడ సమావేశమైనట్లు భోగట్టా. ప్రశాంతంగా జరుగుతున్న సమావేశంలో చత్తీస్‌గఢ్ నుండి మరోవైపు వెళ్లడానికి పరిస్థితిలు అనుకూలంగా ఉన్నాయా.. ఇక్కడ పోలీసు బలగాలను ఎదుర్కొంటూ యుద్ధం చేయాలనే దానిపై ప్లీనరీలోచర్చించినట్లు తెలిసింది. ఈ సమయంలోనే పోలీసులకు విషయం తెలియ డంతో భారీ ఎత్తున పోలీసు బలగాలు చుట్టుముట్టడంతో మావోయిస్టు అధినాయకత్వం ఆందోళనకు గురై అక్కడి నుండి ఎస్కేప్ కావడానికి ప్రయత్నాలు చేశారు. అయితే ఆ ప్రాంతా నికి సంబంధించిన మావోయిస్టు నాయకులు ఎక్కువగా ఉ ండటం వల్ల ఆదివాసీల మద్దతు కలిసి రావడంతో పాటు కీలక నేతలు, కొన్ని దళాల ప్రతినిధులు, సభ్యులు కూడా రహస్య దారుల గుండా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినట్టు తెలుస్తోంది. అయినప్పటికీ అక్కడ ఆదివాసీలు ఎక్కువగా ఉండడం వల్ల వారిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా 3,000 మంది ఆదివాసీలు కర్రెగుట్టల పైకి వచ్చారని భోగట్టా. ప్రస్తుతం కర్రె గుట్టల గుహల్లో ఒరిజినల్ మావోయిస్టు దళాలు కొన్ని ఉ ండవచ్చుననే అనుమానాలు కూడా బలపడుతున్నాయి. వారితో పాటు ఆదివాసీలు, వారితో కలిసి పనిచేసినందున వారిని కూడా పోలీసులు టార్గెట్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నుండి పోలీసు బలగాలు హెలికాప్టర్ ద్వారా గుట్టపైకి చేరుకొని స్మోక్ బాంబులు వేసి స్పృహ కోల్పోయిన వారిని చంపేస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం వరకు కర్రెగుట్ట లో ఎంతమంది మావోయిస్టులు మరణించారనేది ఇంకా స్పష్టత లేకపోయినా..దాదాపు 25 మంది వరకు ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయినట్టు తెలిసింది. పోలీసులు కూడా మావోయిస్టులు మరణిస్తే వారి డెడ్‌బాడీలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తారు. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తిస్థాయిలో సెర్చ్ కానందున పోలీస్ బలగాలు కూడా అక్కడ ఏం జరుగుతుందనేది ప్రకటించడం లేదు. కర్రెగుట్టల్లో కూడా మావోయిస్టు అగ్రనేతల సభ్యుల కన్నా ఆదివాసీలే బలవుతున్నానేది పౌరహక్కుల సంఘాలు చెబుతున్న మాట. రాష్ట్రపతికి, హోంశాఖకు ఎవరు ఎన్ని రకాలుగా ఆక్రోసించినా, ఎవరికి విజ్ఞాపన చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడంతో ఆదివాసీల ఊచకోత కొనసాగుతూనే ఉందనేది పౌర హక్కుల సంఘం నేతల ఆవేదన.

### చుట్టున్న గ్రామాలను దిగ్బంధించిన పోలీసులు

కర్రెగుటల్లో ఉన్న మావోయిస్టు పార్టీ దళాలకు చుట్టుపక్కల ఉ న్న గ్రామాల నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందకుండా ఉండేందుకు పోలీసు బలగాలు ఆ గ్రామాలను దిగ్బంధించాయి. దీంతో ఆదివాసీ గ్రామాలన్నీ వారి ఆధీనంలోకి వెళ్ళిపోయాయి. మంచినీళ్లు, ఆహారసరుకులు, ఇతర వనరులు వారికి అందకుండా ఎవరూ సహాయ పడకుండా ఉండేందుకు చుట్టూ పోలీసు క్యాంపులను ఏర్పాటు చేశారు. దానివల్ల ఎన్ని రోజులు కర్రెగుటల్లో మావోయిస్టులు ఉ న్నా వారికి ఆహార వస్తువులు అందకపోతే బయటకు రావడం లేకుంటే అందులోనే ఎన్‌కౌంటర్ చేయొచ్చు అనే ఉద్దేశంతో పోలీసులు చక్రబంధం చేశారు. ప్రస్తుతం ఐదు రోజుల నుండి పోలీసులు గ్రామాలను దిగ్బంధించడంతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

పోలీస్ బలగాల అదుపులో కేంద్ర కమిటీ సభ్యుడు కర్రె గుట్టలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌లో పోలీస్ బలగాలు కేంద్ర కమిటీ సభ్యుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. రహస్య మార్గాల నుండి వెళ్తున్న మావోయిస్టులపై నిఘాను ముమ్మరం చేసిన పోలీస్‌లు వారిని అదుపులోకి తీసుకుంటున్నట్టు తెలిసింది.

# రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి: రాహుల్ గాంధీ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశానని కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ అన్నారు. పాదయాత్ర మొదలుపెట్టక ముందు ఆలోచించానని.. మొదలు పెట్టాక వెనకడుగు వేయలేదని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐసిసిలో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర మొదలుపెట్టాక చాలా మంది తనతో కలిసి నడవటం మొదలుపెట్టారని తెలియజేశారు. పాదయాత్రలో జనం సమస్యలు వినటం నేర్చుకున్నానని అన్నారు. తాను భారత్ సమ్మిట్‌లో శుక్రవారమే పాల్గొనాల్సింది కానీ.. కశ్మీర్‌కి వెళ్లడం వల్ల రాలేకపోయానని తెలిపారు. గత పది సంవత్సరాలలో ప్రపంచ రాజకీయాలు చాలా మారిపోయాయని అన్నారు. ఆధునిక సమాజిక మాధ్యమాలతో అంతా మారిపో యిందని.. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# సేలంలో బాణసంచా పేలి నలుగురు మృతి



జిల్లాలోని కంజనాయక్‌పట్టి గ్రామంలో శుక్రవారం ఒక ఆలయం సమీపంలో ప్రమాదవశాత్తు బాణసంచా పేలిన ఘటనలో ఇద్దరు బాలురు సహా నలుగురు మృతి చెందనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు రూ. 3 లక్షల చొప్పును పరిహారం ప్రకటించారు. ద్విచక్ర వాహనంలో ద్రౌపది అమ్మన్ గుడికి ఓ వేడుక సందర్భంగా గన్నీ బ్యాగులో టపాసుల బండల్స్ తీసుకెళుతుండగా శుక్రవారం రాత్రి 8.50కి అంటుకుని పేలుడు సంభవించింది. కంజనాయకన్‌పట్టీ గ్రామంలోని పూసరిపట్టి బస్ స్టాండ్ వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. చనిపోయిన వారిలో కొట్టమేడుకు చెందిన సెల్వరాజ్(29), గురువల్లియూర్‌కు చెందిన 11 ఏళ్ల ఇద్దరు బాలురు, లోకేశ్(20) ఉన్నారు.